# ఆకాశవాణి విజయవాడ కేంద్రం

## ప్రాంతీయ వార్తా విభాగం

## ప్రాంతీయ వార్తలు

**తేది : 15-03-2026** **సమయం : 6.45 గంటలు**

---

# ముఖ్యాంశాలు

**1.** **గిరి శిఖర గ్రామాలన్నింటికీ భవిష్యత్తులో రహదారులు వేస్తామని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.**

**2.** **విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు.**

**3.** **ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందించేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు.**

**4.** **అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాన్ని భావితరాలకు తెలియజేసే లక్ష్యంతో రాజధానిలో ఆయన స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత వెల్లడించారు.**

**5.** **రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల కోసం ఆందోళన అవసరం లేదని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.**

=========================

గిరి శిఖర గ్రామాలన్నింటికీ భవిష్యత్తులో రోడ్లు వేస్తామని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కె.పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేస్తామని తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు మండలంలోని పలు ఏజెన్సీ గ్రామాల్లో ఆయన నిన్న పర్యటించారు. నందిగరువు గ్రామంలో గిరిజనులతో మాటామంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. గిరిజనుల కష్టాలు వినడానికి, సమస్యలు తీర్చడానికి తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామన్నారు. కూటమి సర్కారు పీపుల్ ఫ్రెండ్లీ ప్రభుత్వమని పేర్కొంటూ..

వాయిస్...30 సెకన్లు

-------------------------

విశాఖపట్నం నుంచి భోగాపురం ఎయిర్‌పోర్టు వరకు రోడ్లను అభివృద్ధి చేస్తున్నట్లు ఆంధ్రప్రదేశ్ పురపాలక శాఖ మంత్రి నారాయణ తెలిపారు. ఇప్పటికే 54 శాతం రోడ్ల నిర్మాణం పూర్తయిందన్నారు. భూ యజమానులతో

మాట్లాడి ఎవరికీ అన్యాయం జరగకుండా చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. విశాఖ నగరంలో మంత్రి నిన్న పర్యటించారు. భోగాపురం విమానాశ్రయాన్ని కలిపే మాస్టర్‌ప్లాన్ రోడ్లు, నేరెళ్లవలస నుంచి కొత్తవలస, బోయపాలెం, కాపులుప్పాడ రోడ్డు, భీమిలి నుంచి దొరతోట జంక్షన్‌కు వెళ్లే రోడ్డును ఆయన పరిశీలించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభం నాటికి మాస్టర్ ప్లాన్ రోడ్లు పూర్తి చేస్తామని నారాయణ అన్నారు. సీతమ్మధార ఏఎస్ఆర్ నగర్‌లోని మురికివాడను ఆధునికీకరిస్తామని మంత్రి తెలిపారు.

---------------------------

ఆంధ్రప్రదేశ్‌లో ఎల్‌పీజీ ఏజెన్సీల వద్ద పరిస్థితి పర్యవేక్షించేందుకు ప్రత్యేక అధికారుల్ని ప్రభుత్వం నియమించింది. డిస్ట్రిబ్యూటర్ల వద్ద సిలిండర్ నిల్వల వివరాల్ని ప్రజలకు తెలియజేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ సౌరబ్ గౌర్ ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలవారీగా కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఎల్‌పీజీ కొరత పేరుతో నిత్యావసర వస్తువుల ధరలు పెంచకుండా చూడాలని జిల్లా అధికారులను ఆదేశించారు. జిల్లాల్లో చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్లకు ఆయన మార్గదర్శకాలు జారీ చేశారు.

---------------------------

రాష్ట్రంలో గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ల కోసం ఆందోళన అవసరం లేదని తెలంగాణ పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజలు ముందు జాగ్రత్తతో ఎక్కువ గ్యాస్ సిలిండర్లు బుకింగ్ చేస్తున్నారని దీంతో సాధారణం కంటే రెట్టింపు సిలిండర్లు బుకింగ్ అవుతున్నాయని తెలిపారు. హైదరాబాదులో ఎల్పీజీ పంపిణీదారులతో సమావేశాన్ని ఆయన నిన్న నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. రాష్ట్రంలో వాణిజ్య సిలిండర్ల సరఫరాలో కొంత కొరత ఉందన్నారు. గృహ అవసరాలకు సంబంధించి గ్యాస్ కొరత లేదని పేర్కొంటూ..

వాయిస్...30 సెకన్లు

---------------------------

ఆంధ్రజాతి కోసం అమరజీవి పొట్టి శ్రీరాములు చేసిన పోరాటాన్ని భావితరాలకు తెలియజేసే లక్ష్యంతో రాజధానిలో ఆయన స్మృతివనం ఏర్పాటు చేస్తున్నామని ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత పేర్కొన్నారు. పొట్టి శ్రీరాములు 58 రోజుల ఆమరణ దీక్షకు గుర్తుగా 58 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాజధాని తుళ్లూరులో అమరజీవి పొట్టి శ్రీరాములు స్మృతి వనం పనులను మంత్రి నిన్న పరిశీలించారు. ఈ రోజు మధ్యాహ్నానికి విగ్రహాన్ని సిద్ధం చేయాలని అమరజీవి పొట్టి శ్రీరాములు మెమోరియల్ ట్రస్టు సభ్యులకు సూచించారు. పొట్టి శ్రీరాములు 125వ జయంతి ముగింపు సందర్భంగా ఆయన కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రేపు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు.

---------------------------

పెరుగుతున్న ట్రాఫిక్ సమస్య పరిష్కరించేందుకు హైదరాబాద్ లో పలు కీలక రహదారుల అభివృద్ధికి చర్యలు చేపట్టామని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తెలిపారు. హయత్ నగర్ తొర్రూర్ క్రాస్ రోడ్ నుంచి జీ స్కూల్ వరకూ రహదారిని 10 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 4-లైన్ల విస్తరణ పనులకు ఆయన నిన్న శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఎల్బీనగర్ నుంచి

హయత్ నగర్ రేడియో స్టేషన్ వరకు 6 కిలోమీటర్ల మేర డబుల్ డెక్కర్ కారిడార్ నిర్మిస్తున్నట్లు పేర్కొంటూ..

వాయిస్...27 సెకన్లు

---------------------------

ప్రతి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వడదెబ్బకు గురైన వారికి ప్రాథమిక చికిత్స అందించేలా అన్ని చర్యలు తీసుకున్నట్లు ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. వేసవి తీవ్రత అంచనాలకు అనుగుణంగా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. అవేర్ ప్లాట్‌ఫామ్ ద్వారా రానున్న 4-5 రోజుల వేసవి తీవ్రతను ముందస్తుగా తెలుసుకునే వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. గతంలో నమోదైన ఉష్ణోగ్రతల ఆధారంగా జాగ్రత్తలు తీసుకునేందుకు 'అవేర్ డిజిటల్ ప్లాట్‌ఫారం'ను ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కోటి 71 లక్షల 66 వేల 381 ఓఆర్ఎస్ ప్యాకెట్లను ఆస్పత్రుల్లో సిద్ధం చేశామని వెల్లడించారు.

---------------------------

సంక్షేమ వసతిగృహాల కోసం నిర్మిస్తున్న భవనాలను వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం నాటికి అందుబాటులోకి తీసుకురావాలని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. సచివాలయంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌తో కలిసి సంక్షేమశాఖల బడ్జెట్ ప్రతిపాదనలపై ఉప ముఖ్యమంత్రి నిన్న సమీక్ష నిర్వహించారు. పాత భవనాల మరమ్మతుల బిల్లులు ప్రతి 15 రోజులకొకసారి చెల్లిస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు సీనియర్ అధికారిని నియమించి బాధ్యత అప్పగించాలని అధికారులకు సూచించారు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఈ వేసవిలో మరమ్మతులన్నీ పూర్తి చేయాలని స్పష్టం చేశారు.

---------------------------

ఉత్తరప్రదేశ్‌లోని మధ్య ప్రాంతాల నుంచి అంతర్గత ఛత్తీస్‌గఢ్ మీదుగా దక్షిణ అంతర ఒడిశా వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి కొనసాగుతుందని అమరావతిలోని భారత వాతావరణం కేంద్రం తెలిపింది. మరాఠ్వాడా నుండి దక్షిణ అంతర కర్ణాటక వరకు ఉత్తర కర్ణాటక అంతర్భాగంగా సగటు సముద్ర మట్టానికి 0.9 కిలోమీటర్ల ఎత్తులో ద్రోణి విస్తరించి ఉన్నదని వాతావరణ కేంద్ర అధికారి ఎం. వెంకట్రావు పేర్కొంటూ..

వాయిస్...20 సెకన్లు

తెలంగాణ రాష్ట్రంలో తేలికపాటి నుండి ఒక మోస్తారు వర్షాలు అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని హైదరాబాదులోని వాతావరణ కేంద్రం తెలిపింది. ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు ఆదిలాబాద్, కోమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్లా, భద్రాద్రి కొత్తగూడెం, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్ నగర్ జిల్లాలలో అక్కడక్కడ కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

=====================